TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 94 | మంగళవారం 02-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## స్కూటీపై వెళుతున్న యువతిపై యాసిడ్ దాడి

### హుటాహుటిన ఎంజిఎంకు తరలింపు

**హన్మకొండ,డిసెంబర్1:** హన్మకొండ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మరో యాసిడ్ దాడి ఘటన కలకలం రేపింది. ఒంటరిగా వెళుతున్నయువతిపై యాసిడ్ దాడి జరిగింది. కాజీపేట మండలం కడిపికొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓ యువతిపై యాసిడ్ దాడి జరిగింది. స్కూటీపై వెళ్తున్న యువతిని బండి ఆపి ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు యువకుల్లో ఒకడు యాసిడ్‌తో దాడి చేసి పరారయ్యాడు. దీంతో యువతి అరుపులకు స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకొని 108కి సమాచారం అందించారు. అనంతరం బాధితురాలిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మడికొండ పోలీసులు ఆరా తీశారు. ఎంజీఎంలో ఉన్న బాధితురాలి వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. యువతి అయినవోలు మండలం వెంకటాపురంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ

### గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్ధం

హైదరాబాద్,డిసెంబర్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకో నున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది.

# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను.. అభివృద్ధి చేస్తా..

## బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు

దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా

గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం

ఉమ్మడి ఎపిలోనూ..తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం

నారాయణపేట- కొడంగల్

ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా

సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది

మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట,డిసెంబర్1:** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు.

మిగతా 2లో...

## హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి

ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా



**హైదరాబాద్,డిసెంబర్1:** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతి పత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండ స్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు.

మిగతా 2లో...

## కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

### రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ



**తిరువనంతపురం,డిసెంబర్1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

# విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం..

## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం



**న్యూఢిల్లీ,డిసెంబర్1:** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు.

## విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర

కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు

విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?

ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,డిసెంబర్1:** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. ఇలా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాటా ్లడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు. అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్‌స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం అని తెలిపారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

## హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

### కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్1:** హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

**9 వేల ఎకరాల్లో రియల్ఎస్టేట్ వ్యాపారం**
**గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి**
**ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా**



**హైదరాబాద్,డిసెంబర్1:** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతి పత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ది పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

# అనుమానాస్పద స్థితిలో యువజంట మృతి

**రంగారెడ్డి,డిసెంబర్1:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. అనుమానస్పద స్థితిలో యువతీ యువకుడు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు కొత్తూరు శివారులోని ఓ కంపెనీలో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. వారిద్దరూ స్థానిక బిస్కెట్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం తండ్రి భోజనానికి ఇంటికి రాగా.. తలుపు గడియ లోపలి నుంచి పెట్టి ఉంది. ఎంతసేపు తలుపు కొట్టిన ఎవరు స్పందించలేదు. దీంతో కిటికీ నుంచి తలుపు గడియ తీసి లోపలికి వెళ్లాడు. ఓ గదిలో అతడి కుమార్తెతో పాటు మరో గుర్తు తెలియని యువకుడి మృతదేహాలను చూశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ యువకుడు యువతిని హత్య చేసి ఆ తర్వాత తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

# చంద్రబాబుపై ఎక్సైజ్ కేసు మూసివేత


**విజయవాడ,డిసెంబర్1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బిగ్ రిలీఫ్ లభించింది. చంద్రబాబుపై గత జగన్ ప్రభుత్వ హయాంలో నమోదైన ఎక్సైజ్ కేసును ఏసీబీ కోర్టు సోమవారం మూసివేసింది. ఫిర్యాదు చేసిన వారు నిరభ్యంతర పత్రం ఇప్పటికే న్యాయ స్థానానికి అందజేశారు. సీఐడీ అధికారుల దర్యాప్తును అంగీకరించి కేసును క్లోజ్ చేసింది ఏసీబీ కోర్టు.

# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

**బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు**
**దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా**
**గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం**
**ఉమ్మడి ఎపిలోనూ..తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం**
**నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా**
**సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది**
**మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి**



**నారాయణపేట,డిసెంబర్1:** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్- నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు-69 ద్వారా వచ్చిన నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. 'విద్యాభివృద్ధి కూడా ముఖ్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను రూ. 200 కోట్లతో ఏర్పాటు చేశాం. యెన్నం శ్రీనివాస్ రెడ్డి అడిగిన వెంటనే ట్రిపుల్ ఐటీ కాలేజీ తెచ్చాం.. పాలమూరు విశ్వవిద్యాలయంలో కావాల్సిన కోర్సులన్నీ తెచ్చా.. పాలమూరు జిల్లా విద్యాపరంగా రాష్ట్రానికి మోడల్‌గా ఉండాలి. సన్నబియ్యం, ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్సు అన్నీ అమలు చేస్తున్నాం.. ఇది చాలదన్నట్లు మా ఆడబిడ్డలు పెట్రోల్ బంకులు, వెయ్యి బస్సులకు యజమానులు అయ్యారు. అంబానీ, అదానీలకు సమానంగా హై టెక్ సిటీలో మా అక్కలకు స్టాల్స్ వచ్చాయి. మీరు ఒక్కసారి ఆశీర్వదిస్తే ఇవన్నీ సాధ్యమయ్యాయి. అందుకే మాకు అండగా ఉన్న పాలమూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. మా మాదిగ సోదరులు వర్గీకరణ కోసం చేయని పోరాటంలేదు.. కానీ సుప్రీంకోర్టు తీర్పు వెంటనే నేను వర్గీకరణ చేసి మాల, మాదిగ పంచాయితీ లేకుండా చేసి చూపించా. బీసీ లెక్క చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచాం. సంక్షోభం దిశలో ఉన్న రాష్ట్రాన్ని సక్కగా చేస్తున్నా. స్థానిక ఎన్నికలపై మాట్లాడుతూ.. కాళ్లల్లో కట్టెలు పెట్టే వారిని సర్పంచులుగా గెలిపిస్తే.. మళ్లీ అడ్డంకులు సృష్టిస్తారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ పెట్టుకుని.. మన తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుదాం. ఇన్ని చేస్తుంటే.. మీరు సర్పంచులుగా వేరే వారిని గెలిపిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారు. పార్టీలను పదేళ్లు పక్కన పెడదాం.. మన పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. ఈ గడ్డ దేశానికి జైపాల్‌రెడ్డి లాంటి నాయకుడిని.. మనకు బూర్గుల రామకృష్ణారావు లాటి తొలి సీఎంను ఇచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే మమ్మల్ని గెలిపించారో.. ఇప్పుడు సర్పంచులుగా కాంగ్రెస్ నేతలను ఆశీర్వదించి.. మన ప్రభుత్వ అభివృద్ధిని కొనసాగించాలి. మీ అందరి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు



# వైకుంఠ ద్వార దర్శనానికి భారీగా రిజిస్ట్రేషన్లు

**నేడు ఈ-డిప్ ద్వారా భక్తులకు టోకెన్ల కేటాయింపు**

**తిరుమల,డిసెంబర్1:** తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ న్ ప్రక్రియ గడువు ముగిసింది. దాదాపు 1.80 లక్షల టోకెన్ల కోసం రికార్డు స్థాయిలో 24 లక్షల మంది భక్తులు పేర్లు నమోదు చేసుకున్నట్లు టిటిడి ప్రకటించింది. తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు తితిదే వెల్లడించిన విషయం తెలిసిందే.డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1.. ఈ మూడు రోజులకు ఆన్‌లైన్‌లో ఈ-డిప్ ద్వారా భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 లక్షల మంది భక్తులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. డిసెంబరు 2న నిర్వహించే ఈ-డిప్ లాటరీలో ఎంపికైన భక్తులకు తితిదే టోకెన్లు కేటాయిస్తుంది. అత్యధికంగా తితిదే మొబైల్ యాప్ ద్వారా 13.4 లక్షల మంది, తితిదే వెబ్‌సైట్ ద్వారా 9.3 లక్షల మంది, ఏపీ ప్రభుత్వం వాట్సాప్ ద్వారా 1.5 లక్షల మంది భక్తులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తితిదే తెలిపింది. జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు మిగిలిన ఏడు రోజులుసర్వదర్శనానికి యథాతథంగా అనుమతించ నున్నట్లు తితిదే వెల్లడించింది. రోజుకు 15వేల చొప్పున రూ.300 దర్శనం టోకెన్లు, రోజుకు వెయ్యి శ్రీవాణి టిక్కెట్లను ప్రత్యేకంగా డిసెంబరు 5వ తేదీన ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపింది. చివరి 3 రోజులు జనవరి 6,7,8 తేదీల్లో స్థానికుల కోసం రోజుకు 5వేల టోకెన్లు చొప్పున డిసెంబర్ 10న విడుదల చేయనున్నట్లు పేర్కొంది. వైకుంఠద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తితిదే ప్రకటనలో పేర్కొంది.

# ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

**- సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే - సభ సమయాల్లో డ్రామాలు వద్దు.... - విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్1:** బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళు
_న్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను.

దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.

# శ్రీరంగనాధుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ



**తిరుమల,డిసెంబర్1:** తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# బెంగళూరు రోడ్లు..ట్రాఫిక్ అధ్వాన్నం

**ఎయిర్‌పోర్ట చేరడానికి నానా తంటాలు పడ్డా**

**ఎక్కడా ఒక్క ట్రాఫిక్ పోలీసుల జాడలేదు**

**సమాజ్‌వాది ఎంపి రాజీవ్ రాయ్ ఘాటు విమర్శలు**

**బెంగళూరు,డిసెంబర్ 1** బెంగళూరు రోడ్లు, అక్కడి ట్రాఫిక్ సమస్యలు ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగళూరు ట్రాఫిక్ పై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు ట్రాఫిక్ చాలా ఘోరంగా ఉందని.. నగర పోలీసులు నిష్ప్రయోజకులంటూ విమర్శించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆదివారం తాను దిల్లీ బయల్దేరగా.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రోడ్డుపై ఒక్క ట్రాఫిక్ పోలీస్ కూడా లేరని అన్నారు. విమానాశ్రయానికి సమయానికి చేరుకోవడంలో ఇబ్బంది నెలకొనడంతో బెంగళూరు పోలీసులను సంప్రదించినప్పటికీ.. వారు స్పందించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ ట్రాఫిక్ సమస్యపై ఎంపీ సోషల్ మీడియా వేదికగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య దృష్టికి తీసుకెళ్లారు. బెంగళూరులో ట్రాఫిక్ నిర్వహణ సరిగా లేదని.. అందమైన నగరంగా ప్రఖ్యాతి చెందిన నగరం అసమర్థ అధికారుల వల్లే అపఖ్యాతిని మూటగట్టుకుంటోందని విమర్శించారు. ట్రాఫిక్ సమస్యల వల్ల అందరి నుంచి విమర్శలు ఎదుర్కొంటోందని అన్నారు. దీంతో నగర ట్రాఫిక్‌పై మరోసారి చర్చ మొదలైంది. బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యల పై ఇటీవల పలువురు ప్రముఖులు తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా పేర్కొనడంతో ఈ సమస్యపై చర్చలు మొదలయ్యాయి. ఇటీవల వ్యోమగామి శుభాన్షు శుక్లా బెంగళూరు ట్రాఫిక్‌పై స్పందిస్తూ.. బెంగళూరు రహదారులపై ప్రయాణం కంటే అంతరిక్షంలోకి వెళ్లడమే సులువని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. బెంగళూరులో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి రూ. 19వేల కోట్ల భూగర్భ సొరంగ రహదారి నెట్‌వర్క్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

# దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

**ముగ్గరుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు**

**ఇంఫాల్,డిసెంబర్1:** దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగొరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

# రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

**- ఆత్మహత్య కాదది.... ప్రభుత్వ హత్యే - ఎక్స్ వేదికగా హరీష్ రావు ఆరోపణ**



**హైదరాబాద్,డిసెంబర్1:** ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ ఘటనపై స్పందించిన అయన రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

# శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

**ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు**

**కొలంబో,డిసెంబర్1:** దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు పక్కాగా ఏర్పాట్లు

### అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం



**హైదరాబాద్,డిసెంబర్1:** ఈనెల 8,9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈసమ్మిట్‌కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పా టు చేసి ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, గౌరవ ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపా రు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పం దాలు కుదుర్చుకునే అవకా శం ఉన్నాయని పేర్కొన్నా రు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్‌తో ముగుస్తుందని వెల్లడించారు.

## పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట

### కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు

**హైదరాబాద్,డిసెంబర్1:** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. దిల్లీలోని ఘాజీపుర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక ప్రక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన ఈ ఘనత పట్ల ఆ స్టేషన్ సిబ్బందికి ఉన్నతాధి కారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డితో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్.. మొత్తం సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ పక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థా నాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం.


## పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

### జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో తుమ్మల చర్చలు

**హైదరాబాద్,డిసెంబర్1:** పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొను గోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమా న్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని తెలిపారు.

# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి..

### - హడ్కో చైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి - ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ



**హైదరాబాద్,డిసెంబర్1:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో చైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బు÷-లలెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో చైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్టక్ష్రన్) అంశాన్ని సీఎం హడ్కో చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో చైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో చైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా చైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో చైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నెలనెలా ఇంటివద్దకే పెన్షన్ల పంపిణీ

### - ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముందుకే వెళ్తున్నాం
### - పరకామణి చోరీలో దోషులకు శిక్ష తప్పదు - ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన అనగాని





**తిరుపతి,డిసెంబర్1:** ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్ అందిస్తూ దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎంతటి ఆర్థిక ఒత్తిడి, ఒడిదుడుకులు ఉన్నా నెలనెలా సక్రమంగా పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడిదన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జీవకోన 48, 49 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. గత 17 నెలల వ్యవధిలో తిరుపతి జిల్లాలో ఒక నెలకు 2.62 లక్షల మంది లబ్ధిదారులకు సుమారు రూ.113 కోట్ల పింఛన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా.. విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను పర్యాటక టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమల పరకామని చోరీ కేసులో సీఐడీ విచారణ గడువు పూర్తి అవుతున్న నేపథ్యంలో నిందితులు ఎవరనేది క్లియర్‌గా తెలుస్తుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పరకామణి చోరీ అంశాన్ని ప్రస్తావించారు. తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. దొంగతనం చేసిన వ్యక్తితో రాజీకిపోవడం చరిత్రలో జరగని, వినని విషయమన్నారు. విచారణ పట్ల వ్యంగ్యంగా మాట్లాడే అర్హత భూమన కరుణాకర్ రెడ్డికి లేదని అన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. సూత్రధారి, పాత్రధారి ఆయనే కాబట్టి వ్యంగ్యంగా మాట్లాడుతారని వ్యాఖ్యలు చేశారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ నియామకంలో ఆనంద్ రెడ్డి కోర్టును ఆశ్రయించారని.. ఆ వ్యవహారంలో తప్పు ఉంటే ఐజీ, డిఐజి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కల్తీ నెయ్యి, పరకామణిలో తప్పులు చేశామని ఒప్పుకుంటూనే, తాము చేయలేదని, ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని అన్నారు. ఏడుకొండల వాడి దగ్గర ఎవరు తప్పు చేసిన శిక్ష అనుభవించక తప్పదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

# చిన్నిచిన్న సమస్యలు పార్టీలో సహజమే

### - టిడిపి యూనివర్సిటీ లాంటిది - మై టిడిపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి
### - పార్టీ కాప్పు కబర్లు కార్యక్రమంలో లోకేశ్

**అమరావతి,డిసెంబర్1:** పార్టీ నేతలు అలక వీడాలని, సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకురావాలని టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆ పార్టీ నేతలతో అన్నారు. టిడిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ పాల్గని ప్రసంగించారు. టిడిపి యూనివర్సిటీ లాంటిందన్నారు. మై టిడిపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తామన్నారు. పార్టీ కుటుంబం వంటిదని, చిన్న, చిన్న సమస్యలు సహజమన్నారు.క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కుటుంబ సాధికార సారథులతో కలిసి కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని చెప్పారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేసి స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని దిశానిర్దేశం చేశారు.గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉపముఖ్యమంత్రులుగా పనిచేయాలనేది పార్టీ సిద్ధాంతం, విధానమని చెప్పారు.

వైసిపి ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశామని తెలిపారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలని, స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని చెప్పారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. పనిచేసే వారిని ప్రోత్సాహిస్తామన్నారు. అందరం ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేస్తేనే విజయాలు సాధిస్తామన్నారు. కష్టం లేనిదే ఫలితం లేదని, అందరూ కష్టపడాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, మాజీమంత్రులు ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, విధులు, బాధ్యతలపై మార్గదర్శనం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను లోకేష్‌కు నివేదించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించినన పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

# దర్శకుడు శాంతారామ్ బయోపిక్

## సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా



నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు. ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# బలగం వేణు ఎల్లమ్మ

## త్వరలోనే హీరో పేరు వెల్లడిస్తామన్న దిల్ రాజ్



'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యూడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు. కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.

# స్పిరిట్‌లో నెటెటివ్ షేడ్ రోల్

## కాజోల్ ఎంట్రీ అంటూ వార్తలు



అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి ట్రెండ్ సెట్టింగ్ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ ఒబెరాయ్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో కీలకమైన నెగటివ్ షేడ్స్ ఉన్న ఓ ముఖ్యమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ కాజోల్‌ను సంప్రదించినట్టు సమాచారం. మొదట ఈ పాత్రను బాలీవుడ్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ చేయాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఆమె 'స్పిరిట్' నుంచి తప్పుకున్నారని టాక్. దాంతో ప్రత్యామ్నాయంగా కాజోల్‌ను తీసుకోవాలని చిత్రబృందం భావించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. 1992లో 'బెఖుడి' ద్వారా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కాజోల్, దక్షిణాది భాషల్లో చాలా అరుదుగానే నటించింది. ధనుష్‌తో నటించిన 'వి ఐ పి 2' లో విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇప్పుడు 'స్పిరిట్' ద్వారా ఆమెకు టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఇక 'స్పిరిట్' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కీలక సన్నివేశాల్లో ప్రభాస్ పాల్గొన్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. తన కెరీర్‌లో మొదటిసారిగా ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నందున అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కొత్త లుక్, కొత్త బాడీ లాంగ్వేజ్‌తో ప్రభాస్ కనిపించబోతున్నారని సమాచారం. 'స్పిరిట్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి హాజరవడం పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో ఆయన కూడా సినిమాలో ఒక కీలక అతిథి పాత్రలో కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వస్తున్నాయి.




# 2027 ప్రపంచ కప్ వరకు ఢోకా లేదు

### కోహ్లీకి భారత జట్టు బ్యాటింగ్ కోచ్ ఫుల్ సపోర్ట్

### కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించిన సితాంశు కోటక్




భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత భారత జట్టు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా కోహ్లీ భవిష్యత్తు గురించి వస్తున్న ఊహాగానాలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. కోహ్లీ ఫామ్, ఫిట్‌నెస్ ప్రపంచ స్థాయిలోనే ఉన్నాయని, అందుకే 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు అతని స్థానం ప్రశ్నార్థకం కాదని కోటక్ స్పష్టం చేశారు. అయితే కోహ్లీ-రోహిత్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో బీసీసీఐ అత్యవసర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది.

రాంచీలో జరిగిన మొదటి వన్డేలో విరాట్ కోహ్లీ 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శన తర్వాత కోటక్ అతన్ని కొనియాడారు. "ఇది నిస్సందేహంగా అద్భుతమైన ఇన్నింగ్స్. కోహ్లీ చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. అతను పూర్తిగా అసాధారణమైన ఆటగాడు, బాధ్యత తీసుకుని అతను ఆడిన విధానం చాలా బాగుంది" అని కోటక్ అన్నారు. కోహ్లీ టెస్ట్, 20ల నుంచి రిటైర్ అయిన తర్వాత అతని భవిష్యత్తుపై వస్తున్న చర్చలను కోటక్ తోసిపుచ్చారు. కోహ్లీ తన ఫామ్, ఫిట్‌నెస్‌తో యువ ఆటగాళ్లు కలలు కనే స్థాయిలో ఇంకా ప్రదర్శన ఇస్తున్నప్పుడు, అతని భవిష్యత్తు గురించి చర్చించాల్సిన అవసరం లేదని కోటక్ స్పష్టం చేశారు. "అతని ఫిట్‌నెస్ చూస్తే, అతని గురించి ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదు" అని కోచ్ బలంగా నొక్కి చెప్పారు. మ్యాచ్ సమయంలో కోహ్లీ వెన్ను సమస్యతో ఫిజియోల వద్ద చికిత్స తీసుకున్న విషయంపై.. "నాకు తెలిసినంతవరకు అతని వీపు బాగానే ఉంది. అతను పర్వాలేదు" అని కోటక్ తెలిపారు. విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మపై వస్తున్న విమర్శలను కూడా కోటక్ కొట్టిపారేశారు. కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ప్రాక్టీస్ సమయంలో యువ ఆటగాళ్లకు తమ అనుభవంతో వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని కోచ్ పేర్కొన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు వారు బలమైన ప్రదర్శన ఇస్తున్నారని వివరించారు. రెండో వన్డేకు ముందు, జట్టు నిర్వహణ, సీనియర్ ఆటగాళ్ల మధ్య కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి బీసీసీఐ ఒక ముఖ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ ముఖ్యమైన సమావేశం డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో జరగనుంది. బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా.. సంయుక్త కార్యదర్శి ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లు, ప్రస్తుత టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. సెలెక్టర్లు, జట్టు నిర్వహణ పూర్తిగా ఏకీభవించేలా చూడటం, ఆటగాళ్ల కోసం మెరుగైన అభివృద్ధి ప్రణాళికలు, మొత్తం జట్టు పనితీరును మెరుగుపరచడం బీసీసీఐ లక్ష్యంగా పెట్టుకుంది.

# క్రికెటర్ రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గొచ్చా?

టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫార్మాట్-నిర్దిష్ట రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు, భారత అభిమానులకు ఇది సహజమైన చర్యగా అనిపించింది, కానీ మే 2025 వచ్చేసరికి, ఇద్దరు దిగ్గజాలు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంతో మొత్తం భారత క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. దీంతో టెస్ట్ అభిమానులు కోహ్లీ రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, ఒక ఆటగాడు ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. రిటైర్మెంట్, తిరిగి రావడానికి ఐసిసి ఎటువంటి పరిమితిని విధించలేదు. అంటే, ఆటగాడు కోరుకుంటే ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా జట్టులోకి తిరిగి రావచ్చు. ఆటగాడు తిరిగి వచ్చే పరిస్థితిలో తన బోర్డు, సెలెక్టర్ల నుండి అధికారిక అనుమతి తీసుకోవాలని ఐసిసి చెబుతోంది. ఆడాలా వద్దా అనేది పూర్తిగా కొత్త టీమ్ మేనేజ్‌మెంట్, క్రికెట్ బోర్డు చేతుల్లో మాత్రమే ఉంటుంది. రిటైర్మెంట్ ఎల్లప్పుడూ వయస్సు కారణంగా తీసుకోరు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు - ఫిట్‌నెస్ తగ్గిపోవడం, పనితీరు ఒత్తిడి, జట్టులో స్థానం గురించి అనిశ్చితి, వ్యక్తిగత కారణాలు, నిరంతరం ఆడుతూ ఉండటం వల్ల కలిగే మానసిక అలసట, వివాదం లేదా విమర్శలకు దూరంగా ఉండటం. ఆటగాళ్ళు కొన్నిసార్లు భావోద్వేగాలలో కూడా నిర్ణయాలు తీసుకుంటారు, తరువాత పరిస్థితులు మారినప్పుడు తిరిగి రావడానికి మార్గం వెతుకుతారు. క్రికెట్ చరిత్రలో, ఆటగాళ్ళు పదేపదే రిటైర్మెంట్ తీసుకున్న, అన్నిసార్లు తిరిగి వచ్చిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. షాహిద్ అఫ్రిది అత్యధిక సార్లు రిటైర్ అయిన ఆటగాడు. అఫ్రిది 2006లో టెస్ట్ క్రికెట్ వదిలేశాడు, ఆ తర్వాత కొన్ని నెలల్లో తిరిగి వచ్చాడు. 2011లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు, కానీ మళ్ళీ తిరిగి వచ్చాడు. అతని కెరీర్ రిటైర్మెంట్- రిటర్న్ కథలా ఉంది. మొహమ్మద్ అమీర్ 2020లో రిటైర్మెంట్ తీసుకుని 2024లో తిరిగి వచ్చాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అమీర్, టీ20 ప్రపంచ కప్ 2024 కోసం తిరిగి రావాలని ప్రకటించి మళ్ళీ చర్చల్లోకి వచ్చాడు. బెన్ స్టోక్స్ 2022లో వన్డేల నుంచి రిటైర్ అయ్యాడు, కాని 2023 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను రక్షించడానికి మళ్ళీ వచ్చాడు. కెవిన్ పీటర్సన్ 2011లో వైట్ బాల్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చాడు. ఆటగాడి తిరిగి రావడానికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఇది పూర్తిగా సెలెక్టర్లు, బోర్డు, ఆటగాడి ఇష్టతపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ రోజు ఒక ఆటగాడు రిటైర్ అయితే, ఈ నిర్ణయం ఎల్లప్పుడూ అంతిమం కాదని అభిమానులు అర్థం చేసుకోవాలి, తిరిగి రావడానికి మార్గం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను కోహ్లీ గొప్పగా ప్రారంభించాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు స్పష్టమైన ముగింపు పలికాడు. మొదటి వన్డేలో 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన తర్వాత, తాను ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని కోహ్లీ స్పష్టంగా చెప్పాడు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146


TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
జనరల్ న్యూస్
మంగళవారం,2-12-25




# విషమిచ్చి నాటు కోళ్లను చంపిన గుర్తుతెలియని వ్యక్తులు

## తీవ్రంగా నష్టపోయామని రైతు యాకయ్య ఆవేదన

**తొవ్వ స్వాగతం , నెల్లికుదురు, డిసెంబర్ 01**





ఇంటి వద్ద ఎవరు లేని సమయం చూసి నాటుకోళ్లకు విషపురితమైన మందును తృణ ధాన్యలలో కలిపి చంపిన సంఘటన మండలంలోని నైనాలలో సోమవారం చోటుచేసుకుంది.బాధిత రైతు ఆకుల యాకయ్య (మేడం)తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తమంతా వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లిన సమయం చూసి గుర్తుతెలియని వ్యక్తులు తృణ ధాన్యాలలో విషం కలిపి నాటుకోళ్లను చంపారని, వాటిని ఎంతో ఇష్టంగా పెంచుకుంటున్నామని తెలిపారు.వాటి విలువ పది వేల రూపాయలు ఉంటుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తనకు పడని వ్యక్తులే ఈ పని చేశారని భవిష్యత్తులో ఇంట్లో ఉండే పశువులకు రక్షణ ప్రశ్నార్థకంగా ఉందని వాపోయారు. తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారీ జన సందోహం మధ్య గరిక నామినేషన్

**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 1:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ జన సందోహం మధ్య పట్టణ కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి అని కోరారు.ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమపథకాలను అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా చూస్తాను నన్ను ఆశీర్వదించండి అంటూ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా అంబేద్కర్ వాది నామినేషన్ దాఖలు

**తొవ్వ స్వాగతం నర్సింహులపేట, డిశంబర్.1**



మండల కేంద్రంలోని గ్రామ సర్పంచి పదవి ఎస్ సి జనరల్ కావడంతో అంబేద్కర్ భావజాలంలో పనిచేసే వ్యక్తి ఉన్నత విద్యావంతుడు సామాజిక స్పృహ, అభ్యుదయ భావాలు కలిగి, సమాజాన్ని చైతన్యపరిచే వ్యక్తి సత్య అసత్యాలను సునిశ్చితంగా విశ్లేషణ చేసే విశ్లేషకుడిగా సమాజంలో గుర్తింపు కలిగిన వ్యక్తిగా ఎర్ర వెంకట్రాంనర్సయ్య తొలుత మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి తన అనుచర గణంతో సర్పంచి అభ్యర్థిగా నామినేషన్





దాఖలు చేసి గడప గడప ప్రచారాన్ని చేపట్టారు, ప్రజలలో వారికి కావలసిన, ఊరికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రజల ఆశీర్వాదంతో ముందుకెళుతూ గ్రామ ప్రజలలో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ కుమార్, ఎన్నమల్ల సందీప్, మండల ఉపాధ్యక్షులు నేలకుర్తి సత్యనారాయణ రెడ్డి, మేరుగు యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు పొడుపు గంటి అంజి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్రనితీష్ కుమార్, బుత్ అధ్యక్షులు దాసరోజు హరీష్ కుమార్, ఎర్ర నిఖిల్ కుమార్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్, కొమిరె యాకయ్య, మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల కొరకు పొరాడే కమ్యూనిస్టులను గేలిపించండి

## సిపిఎం సర్పంచ్ అభ్యర్థి ఇసంపేల్లి సంగీతను గేలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న

**తొవ్వ స్వాగతం ,**

**నెల్లికుదురు, డిసెంబర్ 01**




ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునీగంటి రాజన్న కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని మునిగలవేడులో గ్రామ శాఖ సమావేశం మచ్చ వెంకన్న అధ్యక్షతన పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ సన్నాహక సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ . వ్యవసాయ కార్మికులకు ఉపాది కల్పించాలని , నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సంఘటిత అసంఘటిత రంగా కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని వివిధ రంగాలలో పనిచేసే మహిళ కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా. వివిధ గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ప్రజాస్వామికవాదులు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు అందరు కూడా తమ విలువైన ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో అభ్యర్థి సంగీతను గెలిపించాలని పిలుపునిచ్చారు. . ప్రజలు ఆదరించి వారి గెలుపులో తమ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, గ్రామ నాయకులు బత్తెం సత్యనారాయణ, ఎండి యాకుబ్, మచ్చ వెంకన్న, బోడ మంగ్య, బండ వెంకన్న, సోమ కమలాకర్ ,భూక్య బుజ్జిలి తదితరులు పాల్గొన్నారు.

# రాష్టస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థిని.

**తొవ్వ స్వాగతం ,చెన్నారావుపేట, డిసెంబర్ 01,**



చెన్నారావుపేటమండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పల్లకొండ శ్లోక అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శ్లోక ప్రదర్శించిన ధాన్యం బస్తాలను తక్కువ సమయంలో యంత్రంతో నింపే పద్ధతి అనే అంశం కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు అలాగే పాఠశాల చెందిన యాసం అనన్య ద్వితీయ బహుమతి .బోడ వేణు తృతీయ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ దామర గణేష్ ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం. కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యాయుని

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి కార్యకర్తల ఎమ్మెల్యే మురళి నాయక్ సమక్షంలో చేరికలు



తొవ్వ స్వాగతం కేసముద్రం,డిసెంబర్ 1,

కేసముద్రం మండలం సప్పిడి గుట్ట తండా గ్రామపంచాయతీకి చెందిన బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ బిక్షపతి, అదేవిధంగా కార్యకర్తలు బానోత్.వెంకన్న, జాటోత్ బోధ్యనాయక్, జాటోత్ చిన్న,జాటోత్ రవి నాయక్ లు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బానోతు బద్రునాయక్,సప్పిడి గుట్ట తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి నాయక్,వాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రాష్టస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 1:**



వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థి కనకబోయిన బాలరాజు అండర్ 19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కనగల్ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్ 19 ఖో ఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఈ సందర్భంగా బాలరాజు ను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రయి సున్నీసా బేగం, ఉపాధ్యాయులు రాజు, లింగస్వామి అభినందించారు.

https://epaper.thovvanews.in

తొవ్వ స్వాగతం

జిల్లా వార్తలు

మంగళవారం ,02-12-25

# సర్పంచుగా అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## బిఆర్ఎస్ అభ్యర్థి బత్తిని కృష్ణవేణి అనిల్ గౌడ్



తొవ్వ స్వాగతం,నెల్లికుదురు, డిసెంబర్ 01

ఎర్రబెల్లి గూడెం గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని ఆదరించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బత్తిని కృష్ణవేణి అనిల్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, పల్లె దావకాన, రైతు వేదిక, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు వంటి అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. అభివృద్ధిని చూసి మరో మారు సర్పంచుగా అవకాశం ఇస్తే గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ నేతల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. గ్రామంలోని యువత, తోపాటు సబ్బండ వర్గాల ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బారాస అభ్యర్థిగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సీతామహాలక్ష్మి దంపతులతో పాటు మండల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.




# సైబరాబాద్‌లో శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయి గౌరవం

### దేశ వ్యాప్తంగా ఏడవ స్థానంలో శామీర్పేట్

### తెలంగాణలో తొలి స్థానంగా గుర్తింపు

### సేవ, పరిశుభ్రత, ఫిర్యాదుల పరిష్కారంలో అగ్రస్థానం




హైదరాబాద్, డిసెంబర్ 1 :

దేశంలోని అత్యుత్తమ పోలీస్ స్టేషన్ల ర్యాంకింగ్లో శామీర్పేట్ పోలీస్ స్టేషన్ అద్భుత ప్రదర్శనతో జాతీయస్థాయిలో ఏడవ స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. గృహ మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ ర్యాంకింగ్లో శామీర్పేట్ పోలీస్ స్టేషన్ సేవా నాణ్యత, ప్రజా సమస్యల పరిష్కారంలో సమయపాలన, స్టేషన్ పరిశుభ్రత వంటి విభాగాల్లో అత్యుత్తమంగా నిలిచిందని సైబరాబాద్ పోలీసులు ప్రకటించారు. పౌర సేవల విషయంలో శామీర్పేట్ పోలీస్ స్టేషన్ అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించడం, సమస్యను వెంటనే పరిశీలించి పరిష్కరించే విధానం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ, తక్షణ స్పందన వంటి అంశాలు కూడా ఈ విజయానికి కారణమయ్యాయని అధికారులు అభిప్రాయపడ్డారు. స్టేషన్ పరిశుభ్రత, నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థలు ఈ స్టేషన్‌ను ఇతర స్టేషన్లతో పోలిస్తే ప్రత్యేకంగా నిలబెట్టాయని అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకొని సేవలను మెరుగుపరుస్తుండటం కూడా శామీర్పేట్ పోలీస్ స్టేషన్ ప్రత్యేకతగా నిలుస్తోంది.ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, సాంకేతిక వినియోగం, మహిళల భద్రత కోసం చేపట్టిన ప్రత్యేక చర్యలు కలిపి శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌కు ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కేలా చేశాయని అధికారులు తెలిపారు. ఈ విజయంతో సైబరాబాద్ పోలీస్ వ్యవస్థ మరొక జాతీయ గుర్తింపు సాధించిందని, రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర, మహిళా ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి

## రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య

**యాదాద్రి జిల్లా :భువనగిరి: తొవ్వ స్వాగతం, ప్రతినిధి: డిసెంబర్ 1**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న మహిళా ఉద్యమకారులకు సరియైన గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మహిళా ఉద్యమకారుల సమాఖ్య( తె మ ఉ స) రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పనిచేసిన సీనియర్ మహిళా ఉద్యమకారులను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ప్రకటించిన వాగ్దానాలు వెంటనే నెరవేర్చాలని ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ప్రత్యేక తెలంగాణ మహిళా ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె కోరారు. రాష్ట్రం లోని మహిళ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి , ఆరోగ్య భద్రత కల్పించాలని ఆమె అన్నారు. మహిళా ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వారికి ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అన్ని కేసులను బేషరతు ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈనెల 03 న తెలంగాణా తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మహిళా ఉద్యమకారుల సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు కొడారి వెంకటేష్, మహిళా ఉద్యమకారులు రత్నపురం పద్మ, సిద్దుల పద్మ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం డీసీసీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ బాధ్యతలు స్వీకరణ

### పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సేవలకు ఉప ముఖ్యమంత్రి ప్రశంస

### కాంగ్రెస్ బలోపేతానికి కొత్త అధ్యక్షుడిపై నమ్మకం

### మంత్రులు, నాయకుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమం

ఖమ్మం, డిసెంబర్ 1

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా సత్యనారాయణ నాయకత్వం కీలకంగా మారుతుందని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ దళబలాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు కొత్త అధ్యక్షుడు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఇంతకాలం ఖమ్మం డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సేవలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. కష్టకాలంలోనూ కాంగ్రెస్ బాటను బలోపేతం చేయడంలో దుర్గాప్రసాద్ అంకిత భావంతో పనిచేశారని ఆయన అన్నారు. కార్యకర్తలను చైతన్యవంతం చేయడంలో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తరించడంలో ఆయన చేసిన కృషిని నాయకులు కూడా కొనియాడారు. పార్టీకి చేసిన సేవలను గుర్తిస్తూ ఆయనకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణ గౌడ్ బాధ్యతలు స్వీకరించడంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా సమస్యలను పార్టీ వేదికగా ప్రస్తావించి ప్రజలకు చేరువ కావడమే తమ ప్రధాన లక్ష్యమని కొత్త అధ్యక్షుడు వెల్లడించినట్లు తెలియజేశారు. యువతను పార్టీలో చేర్చుకోవడం, గ్రామస్థాయి కమిటీలను మరింత బలోపేతం చేయడం, కార్యక్రమాలను చురుకుగా నిర్వహించడం వంటి అంశాల్లో కొత్త అధ్యక్షుడు దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకత్వ మార్పుతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కొత్త దిశ దొరికిందని పార్టీ వర్గాలు విశ్వసిస్తున్నాయి. కార్యకర్తల ఐక్యతతో పాటు ప్రజల సమస్యలపై పోరాడడంలో కొత్త డీసీసీ అధ్యక్షుడు కీలకంగా నిలుస్తారని నేతలు అభిప్రాయపడ్డారు.






# చందానగర్ లో భారీ అగ్ని ప్రమాదం

తొవ్వ ,ప్రతినిధి , డిసెంబర్ 02:

హైదరాబాద్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల వేసుకున్న గుడిసెలు మంటల్లో తగలబడ్డాయి. సుమారు 50 గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. చందానగర్ జవహర్ నగర్ కాలని ఎస్ విఎస్ నిర్మాణ సంస్థ అంపిల్ నిర్మాణాలు చేపట్టింది. ఈ నిర్మాణానికి సంబంధించిన కార్మికులు అక్కడే గుడిసెలు వేసుకున్నారు. సాయంత్రం ఒక్కసారిగా గుడిసెల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో కార్మికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





TGTEL/25/A0977

తొవ్వ

తేదీ , 02-12-2025, డిసెంబర్ , మంగళవారం .www.thovvanews.com

## బయ్యారంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ.

బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 1.
బయ్యారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి వారి పడి పూజ రామగిరి గాంధీ స్వగృహంలో సోమవారం వైభవంగా నిర్వహించారు.గురు స్వామి పూర్ణచందర్ పడి పూజను భక్తి శ్రద్ధలతో పూజను వైభవంగా నిర్వహించారు.18 మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు.అంతకు ముందు అయ్యప్ప స్వామికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు.అయ్యప్ప నామస్మరణతో బయ్యారం మండల కేంద్రం మొత్తం మార్మోగింది.ఈ కార్యక్రమంలో స్వాములు, మహేందర్,రమేష్ రెడ్డి,శ్రీను,నాగరాజు, సాయి,సుమన్,నరేష్,వీరన్న, లక్ష్మారెడ్డి,ఇతర స్వాములు పాల్గొన్నారు.

# రోజు రోజు కు పెరుగుతున్న "బంధం" '. బంధనాలు



**బఫర్ జోన్లు. ఎఫ్ టి ఎల్ లో నిర్మాణాలు....బంధం చెరువు**

**బంధం కబ్జా చేశారని అధికారులు కూలగొడితే నేడు నిర్మాణాలు**

**ఇరిగేషన్ శాఖ లో సెటిల్ చేసుకున్నామంటున్న కబ్జా రాయుళ్లు**

**ఇరిగేషన్ అధికారులకు ఇష్టారాజ్యం.తోనే నిర్మాణాలు జరిగాయంటున్న ప్రజలు**

**అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ శాఖ తందానా....**

బంధం బంధనాలు తొలగేనా...?

జిల్లా కేంద్రానికి అనుకుని వున్న బంధం చెరువు జిల్లా ప్రజలతో బంధం ఏర్పడి వుంది సుమారు 40ఎండ్లకు పూర్వం జిల్లా ప్రజల తాగు సాగు నీరు కు ఉపయోగపడటం అదేవిధంగా మత్స్యకారుల సంపదకు ఎటువంటి లోటు కలుగకుండా వుండటం తో ఈ చెరువు ప్రజా బంధం చెరువుగా పోల్చారు. 307 సర్వే నెంబర్లో ఉన్న బంధంచెరువు 32.24 ఎకరాల విస్తీర్ణం, ఇందులో 14.19 ఎకరాలు అన్యక్రాంతమైంది. ఎల్టీటీఎల్ పరిధిలోపట్టా భూమి13.30 ఎకరాల్లో ఉంది. కాగా, 302 నుంచి 314 వరకు, 324, 325, 328. 331 342, 345,347లో గల పట్టా భూములు 307/2,307/1 సర్వేనెంబర్ ఉన్న శిఖం భూమి పక్కనఉంది. దీంతో అక్రమార్కుల కన్ను శిఖం భూమిపై
పడింది. అక్రమించి ప్లాట్లు చేసి విక్రయించి అపార్ట్మెంట్లు ఫంక్షనాళ్ళు పరిధిలోనే వున్నట్టు సమాచారం.అదేవిధంగా కొన్ని . ప్రైవేట్ వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది చెరువు లో 3.15 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్టు తెలుస్తుంది
అడ్డగోలుగా ఎన్వోసీ.. లు .. నీటిపారుదల శాఖ ఇష్టారాజ్యం... నీటిపారుదల శాఖ ఇష్టారాజ్యంగా వ్యవహరించి చేతులకు ముడుపులు అందిన వెంటనే.చెరువు శిఖం భూముల్లో అడ్డగోలుగా ఎన్వోసీలు జారీ చేశారు. దీంతో ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో విచ్చల విడిగా ఆక్రమణలు వెలిశాయి. జిల్లాలో 29 చెరువులు ఉండగా, వాటిలో 80 శాతం చెరువులు కబ్జాలకు గురయ్యాయి. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురవుతున్నా చర్యలు లేకపోగా.. డబ్బులు తీసుకొని ఇరిగేషన్ శాఖ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు (ఎన్వోసీ) ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.మున్సిపల్ అధికారులు సైతం ఇంటి అనుమతుల జారీలో లోపభూయిష్టంగా వ్యవహరించడంతో నీటి పారుదల శాఖ మున్సిపల్ రెవిన్యూ అధికారులకు ఇదో ప్రధాన ఆదాయ వనరుగా ఉందనే చర్చ కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో గత 10 ఏండ్ల కాలంలో బంధం చెరువులో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారు
..

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో

## తరలించే ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలి



TP,JAC

పేజీ 7 లో

# బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి హింసించిన దుండగులను కఠినంగా శిక్షించాలి.



## దారుణాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం.

## సందీప్ రెడ్డిని సర్పంచ్ పోటీ నుంచి తొలగించాలని డిమాండ్.

## బీసీ జెఎసి వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట డిసెంబర్ 01 తొవ్వ న్యూస్:
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్ ల ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త యాదిగిరి యాదవ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు దారుణంగా కొట్టడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి మామిడి నాగలక్ష్మి భర్త యాదిగిరి యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన బోళ్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డి లు కిడ్నాప్ చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టి నువ్వు నీ భార్యను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనీయవద్దని మీరు వేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు గురి చేయడంపై తీవ్రంగా మడ్డిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ బిడ్డ మామిడి లక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన గొల్ల వెంకట్రెడ్డి సందీప్ రెడ్డి లు సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి భర్త యాదిగిరిని కిడ్నాప్ చేసి నీ భార్యను మా మీదే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయిస్తావా అంటూ యాదగిరి నోట్లో మూత్రం పోసీ దారుణంగా కొట్టడం మరీ దారుణం అంటూ ఈ ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుర్మార్గులను పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోవైపు బీసీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అగ్రవర్ణ ఆధిపత్య నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాల్లో బీసీ లు పోటీ చేయకుండా అగ్రకులాలకు చెందిన నాయకులు తమ అనుచరులతో పోటీ చేసే బిసి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలను రాష్ట్రంలో పునరావృత్తం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని అన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన సర్పంచ్ అభ్యర్థి సందీప్ రెడ్డి నీ రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ యాదవ్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ నాయకులు దండు రాంబాబు లతో పాటు బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో

# గర్దాసు విక్రమ్ నామినేషన్



**యాదాద్రి జిల్లాబీ రామన్నపేట: తొవ్వ స్వాగతవ్వ ప్రతినిధి: డిసెంబర్ 1**
రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ యువ నాయకులు, సమాజ సేవకులు గర్దాసు విక్రమ్ సోమవారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తాం

## మైత్రి కుటీర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల నరేందర్ రెడ్డి, సుద్దాల ఎల్లయ్య





**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ స్వాగతం ప్రతినిధి :డిసెంబర్ 1**
కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసులందరి సహకారంతో పారదర్శకంగా, సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన ఎడ్ల నరేందర్ రెడ్డి,సుద్దాల ఎల్లయ్య తెలిపారు. ఆదివారం నాడు స్థానిక కమ్యూనిటీ హాల్లో వార్షిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మేక మహేందర్ రెడ్డి, కోశాధికారిగా విన్నకోట రామ్మోహన్ రావు, మెంబర్స్ గా ఎం. రవీందర్ రెడ్డి,పవన్ నాయక్, సూర్య నారాయణ రాజు (చిన్న రాజు),నరసింహ రావు,రంగా రెడ్డి,ఉప్పల వెంకటేశ్వర్లు,నాగ మురళి కృష్ణ,నల్లాన నిర్మల్ కుమార్,వీర ప్రసాద్,వెంబడి వెంకటేశ్వర రావు ,రవీందర్ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

# బందుచంద్రబాబు ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్




**తొవ్వ స్వాగతంనెల్లికుదురు, డిసెంబర్ 01:** మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బందు చంద్రబాబు సోమవారం మండల కేంద్రంలో మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బి ఆర్ ఎస్ తీర్థం పుచుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూశ్రీరామగిరి సర్పంచ్,తౌసహఅన్ని వార్డులను గెలిపించుకొని రావాలని స్థానిక నేతలను కోరారు పార్టీలో చేరిన చంద్రబాబుకు భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలన్నారు..ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకత్వం,అ గ్రామ పార్టీ అధ్యక్షులు డొనికెన శ్రీనివాస్,సర్పంచ్ అభ్యర్థి మద్దెల రమేష్,మాజీ సర్పంచ్ ఆదూరి కళాదర్ రాజు, గ్రామ ముఖ్య నాయకులు గొల్లపల్లి యాదగిరి గౌడ్ (రిటైర్డ్ కండక్టర్), ఎడ్ల మహేష్, పోరండ్ల గణేష్ కార్యకర్తలు ఉన్నారు.

## ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా.

**-ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ రావు.**

బయ్యారం,**తొవ్వ స్వాగతం**,డిసెంబర్ 1. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చులపై నిరంతరం నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాస్ రావు అన్నారు.మండలంలో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న జరగనున్న నేపథ్యంలో సోమవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాసరావు పరిశీలించారు.అనంతరం ఎంపీడీఓ దీపికతో మాట్లాడుతూ మండలంలో పంచాయతీ ఎన్నికలను పగడ్బందీగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అభ్యర్థుల వ్యయలకు సంబంధించిన పరిశీలన చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దైవాదినం తదితరులు పాల్గొన్నారు.

# "స్థానిక పోరు"లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలువాలే.

## గ్రామఅభివృద్ధికై ప్రభుత్వాన్ని నిలదీయాలే



**బారాస పార్టీ కొంతమంది ద్రోహుల వల్లే ఓడింది.!**

**భేషజాలకు వెళ్లకుండా అభ్యర్థులు శత్రువును సైతం కలవాలె!!**

**మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

**ఎన్నికల సన్నాక సమావేశంలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే దిశా దశ నిర్దేశం**

**తొవ్వ స్వాగతం నెల్లికుదురు, డిసెంబర్ 01**

ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థలల్లో సర్పంచులుగా బారాస అభ్యర్థులు గెలవాలె గ్రామల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు దిశా దశ నిర్దేశం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఓడిన మనం ఓడలేదని కొంతమంది మూరు?ల వల్లే పార్టీ ఓటమిపాలైందన్నారు. తండాలు ఎవరి పుణ్యాన గ్రామపంచాయతీలు అయ్యాయో అందులో సర్పంచులుగా కూర్చుంటున్నారో ఆలోచించాలని, గిరిజన రిజర్వేషన్ ను ఆరు నుంచి పదికి పెంచింది కేసీఆర్ కాదా అని గిరిజనులను ప్రశ్నించారు. పోటీలో ఉంటున్న అభ్యర్థులు భేషజాలకు వెళ్లకుండా శత్రువులను సైతం కలవాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలల్లో ఏవి అమలు చేసిందో ప్రజలకు తెలిపి ఓట్లను అడగాలని సూచించారు. కన్నతల్లి లాంటి పార్టీకి మోసం చేస్తే తల్లిని మోసగించినట్లేనని అన్నారు. గత ప్రభుత్వంలో త్రాగునీరు, సాగునీరు, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, రైతు భీమా సకాలంలో అందించే వారమని వాటి ఊసే లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాజుల కొత్తపల్లి రావిరాల చెరువులు మరమ్మతు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. తామే అధికారంలో ఉంటే తెగిన 24 గంటల్లో మరమ్మత్తులు చేసి రైతులు వలస వెళ్లకుండా కాపాడే వారమన్నారు. ఎన్నికల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని వీధుల్లో వివక్ష చూపిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా ఉంటాననీ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలు ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, ఎల్తూరి వెంకటమ్మ, మాజీ మండల అధ్యక్షులు గుగులోతు బిక్కు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పులి రామచంద్రు, మాజీ ఎంపీటీసీల సర్పంచ్ల ఫోరంల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, భానోత్ భీముడు, పట్టణ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, బొజ్జ నాయక్, ఆదూరి కళాధర్ రాజు, ఎండి రెహమాన్, మండల మీడియా కన్వీనర్ ఎడ్ల మహేష్, వివిధ గ్రామాల అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ బరిలో బోయిని ఆనంద్

## స్థానికంగా ఉండే వారికే అవకాశం ఇవ్వండి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ స్వాగతం డిసెంబర్ 1**
రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ పదవికి బోయిని ఆనంద్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని బోయిని ఆనంద్ తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని, సర్పంచిగా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొన్నారు. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యతలని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య మాజీ వైస్ ఎంపీపీ రామన్నపేట నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య మాజీ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి,బోయిన మల్లేశం, నాగటి లక్ష్మణ్, ఏశబోయిన రామచంద్రం, బల్లెం సత్తయ్య, నెమనంది లింగయ్య, సుర్వి యాదయ్య, ఆవుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన భూక్యా లక్ష్మి.

### -పార్టీలోకి ఆహ్వానించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే.



**బయ్యారం,తొవ్వ స్వాగతం డిసెంబర్ 1.**
బయ్యారం మండలంలోకి భూక్యా లక్ష్మి చేరారు. లక్ష్మి ని పార్టీలోకి ఆహ్వానించిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్. ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ జగ్గుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బరిలో నేనున్నా అంటూ ముందుకు రావడం గమనార్హం... కెసిఆర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువెళ్తానంటూ ఒక గిరిజన బిడ్డగా ప్రజల కోసం మీకోసం అంటూ పనిచేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ సీనియర్ నాయకులు కొండల్, కొమ్మురాజుల నాగరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ శోభన్ నాయక్, బంజార తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయూ ) జిల్లా కమిటీ



**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 01:**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శబరీష్ ని మర్యాదపూర్వకంగా సోమవారం కలిసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీ బాధ్యులు కలిశారు కురవి వీరభద్ర స్వామి చిత్రపటాన్ని ప్రసాదన్ని అందించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.. జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి రంగాచౌదరి, జిల్లా బాధ్యులు ముఖేష్, సుభానీ, సుధీర్. తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టు పై దాడులు సరికాదు ..

### జర్నలిస్టు సుమన్ పరామర్శించిన ఐజేయూ జిల్లా కమిటీ

**తొవ్వ స్వాగతం ,ప్రతినిధి ,డిసెంబర్ 02:**
జర్నలిస్టు పై దాడులు సరికాదని ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఐజేయూ జిల్లా అధ్యక్షులు %ఎష్ట% .శ్రీనివాస్ అన్నారు . సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జర్నలిస్ట్ సుమన్ పై దాడి జరిగగా, ఆయన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రికి వెళ్ళి సంఘటన పూర్వపరాలను, దాడి జరగడం వెనుక వున్న వారి వివరాలను సుమన్ ను అడిగి తెలుసుకున్నరు అధైర్య పడవద్దని, జర్నలిస్ట్ లు, టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ అండగా ఉంటుందని సుమన్ కు ధైర్యం చెప్పరు జర్నలిస్ట్ సుమన్ కు మంచి వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి వైద్యబృందాన్ని కోరి, అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను కలిసి సుమన్ పై జరిగిన దాడి విషయాన్ని వివరించి, చట్టపరంగా బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ., సానుకూలంగా స్పందించిన ఎస్పీ డాక్టర్ శబరీష్ వివరాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ..ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా బాధ్యులు ముఖేష్, సుభాని, సుధీర్ సభ్యులు పెనుగొండ రామారావు, టి డబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ బోగస్ హామీలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి

## కేసముద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

## అనంతరం బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తొవ్వ స్వాగతం ,కేసముద్రం,డిసెంబర్ 1,:**బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కేసముద్రం మండలంలో నామినేషన్ వేసినటువంటి సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ సభ్యుల అభ్యర్థులు,గ్రామ ఇంచార్జీలు,గ్రామ నాయకులతో ఘనంగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ...ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.గడపగడపకు మన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారని.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్,శ్రీనాథ్ రెడ్డి,నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, హరీష్ నాయక్, గుగులోత్ వీరు నాయక్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, దుబ్బాకుల వెంకన్న, మోడెం రవీందర్ గౌడ్ ఘనపారపు రమేష్ ,తాజా,మాజీ ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ



## కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరిక.



**తొవ్వ స్వాగతం నర్సంపేట, డిసెంబర్ 01,** ఇటుకాలపెల్లి గ్రామానికి చెందిన సొనబోయిన రాజు,సోనబోయిన కృష్ణ,సొనబోయిన శివకుమార్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,అచ్చ దయాకర్,పొగాకువిఘ్నేశ్,జూలూరి మనీష్,బానోత్ రమేష్,పల్లకొండ శ్రీను,కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## 27 వార్డ్ ప్రజలఆందోళన కౌన్సిల్ ముట్టడికి జనంయత్నం ఎ సర్ది చెప్పి అడ్డుకున్న పోలీసులు



**తొవ్వ స్వాగతం హనంకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఇవాళ ఉద్రిక్తత చోటు చేసుకుంది. తమ డివిజన్లో రోడ్డు వేస్తామని ఇంటి ముందున్న గద్దెలన్నీ కూలగొట్టి సగం రోడ్డు వేసి వదిలేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని 27వ డివిజన్ ప్రజలు కౌన్సిల్ ముట్టడికి యత్నించారు. అక్కడే ఉన్నపోలీసులు వారిని అడ్డుకొని సర్ది చెప్పి పంపించారు. నెల రోజు ల కింద రోడ్డు మంజూరైందని స్థానిక కార్పొ రేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యం లో డివిజన్లోని రోడ్డు పనులు ప్రారంభించి సగం రోడ్డు వేశారని తెలిపారు. దాంతో మున్సిపల్ కమిషనర్ బాగా ఉన్న రోడ్డుపై ఎందుకు మళ్లీ వేస్తున్నారని... వెంటనే పనులు ఆపాలని ఆదేశించడంతో రోడ్డు పనులు ఆగిపోయాయని తెలిపారు. వెంటనే రోడ్డును పూర్తి చేయాలని స్థానికులు కోరారు

# మండలంలో తొలి రోజు నామినేషన్లు

**తొవ్వ స్వాగతం నర్సింహులపేట, డిశంబర్. 01:**

మండలంలో రెండవ రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు సోమవారం ముమ్మరంగా సాగింది. నర్సింహులపేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థులు ఇప్పటి వరకు 05 గురు నామినేషన్ లు వేయగా ,లోక్యాతండా నుండి 03, పడమటిగూడెం 04, గ్యామాతండా 01, వంతడుపుల నుండి 03, పెద్దనాగారం స్టేజీ నుండి 01, గోపతండా 01, పెద్దనాగారం 03, జగ్గుతండా 01,వస్రం తండా నుండి 01, అజమీరా తండా 03, కొమ్ములవంచ 03, రూపులతండా నుండి 01, జయపురం నుంచి 03, బాసుతండా 02, బక్క తండా నుండి 02, ముంగిమడుగు 02, పఖీరా తండా నుండి 02, నరసింహాపురం బంజర నుంచి 02, రామన్నగూడెం నుంచి 01, గోల్ బోడ్కా తండా నుండి 02, కౌసల్యదేవిపల్లి గ్రామం నుండి 02, బొజ్జన్నపేట నుంచి 02 నామినేషన్ పత్రాలు సమర్పించారు. మొత్తం 23 గ్రామ పంచాయితీలకు గాను సర్పంచ్ స్థానాలకు 52, మంది నామినేషన్లు వేయగా,194 వార్డులకు గాను 127 మంది అభ్యర్థులు వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేసినట్లు. ఎంపీడీవో రాధిక తెలిపారు. నేడు చివరిరోజు నామినేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పత్రాల పరిశీలన,అభ్యంతరాల స్వీకరణ, ఉపసంహరణ వంటి కార్యక్రమాలు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం కొనసాగనున్నాయని ఎన్నికల రిక్ టర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



**బొజ్జన్నపేట గ్రామంలో సర్పంచ్ పదవికి నామినేషన్ సమర్పించిన అత్తా కోడళ్ళు**



**నరసింహుల పేటలో టిఆర్ఎస్ అభ్యర్థి నకిరేకంటి శివప్రసాద్ నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం**



**నరసింహుల పేటలో కాంగ్రెస్ అభ్యర్థి పెదమాముల యాకయ్య నామినేషన్ దాఖలు చేయుటకు వెళుతున్న దృశ్యం**

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకుతావుఉండకూడదు:

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొవ్వ స్వాగతందుగ్గొండి, డిసెంబర్ 01 :**



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియనుపకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారదసూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోనిదుగ్గొండిమండలంలోని శివాజీనగర్ లతో పాటు నల్లబెల్లి మండల కేంద్రంలో, రేలకుంట,గీసుగొండమండలంలోని కోనాయిమాకుల, మచ్చాపూర్ లలో గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘంనిర్దేశించినమార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు.నామినేషన్కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటలవరకునామినేషన్ల స్వీకరణఉంటుందనితెలిపారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో తరలించే ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలి



## ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించిన టిపి జేఏసీ

తొవ్వ స్వాగతం ,డిసెంబర్ 02:
రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో తరలించే ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలని దక్షిణ మధ్య రైల్వే అధికారుల లేఖ %వీ. 111.304బ్రా% 2025-26 తేదీ 17.7.2025 , తేదీ 7.10.2025 ప్రకారం సరుకు రవాణా రైళ్ల నిర్వహణ కొరకు 300 ఎకరాల విస్తీర్ణంలో 908.15 కోట్ల వ్యయంతో నిర్మించే రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను ఉత్తర దక్షిణ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న మహబూబాబాద్ లో నిర్మించుటకు రైల్వే శాఖ అధికారులు లేఖల ద్వారా తెలియజేసి ఇప్పుడు వేరే ప్రాంతానికి తరలించే కుట్ర చేస్తున్నారని టిపి జేఏసీ కన్వీనర్ మైస శ్రీనివాస్అన్నారు. సోమవారం రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో తరలించే ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలని స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కలిసి వినతిపత్రం అందించారు ఈ సందర్భాల్లో వెనుకబడిన జిల్లా గిరిజన జిల్లా అయిన ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఈ రైల్వే మెగా డిపో ద్వారా ఉపాధి కలుగుతుంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తం బడ్జెట్ తో ఏ ప్రాజెక్ట్, గాని పరిశ్రమ గాని మహబూబాబాద్ కు మంజూరు కాలేదని . రైల్వే శాఖ ద్వారా మంజూరు అయిన రైల్వే మేగా మైంటెనెయన్స్ డిపో ను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పత్రికల ద్వారా తెలుస్తున్నది మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు మహబూబాబాద్ లోనే రైల్వే మెగా మెయిన్ టెనన్స్ డిపోను నిర్మించుటకు తగు విధంగా స్పందించాలనన్నారు ఎమ్మెల్యే ఈ విషయం చాలా సానుకూలంగా స్పందిస్తూ.. ఇందుకు సంబందించిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అదే విధంగా విజ్ఞాపన పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లకు మెయిల్ ద్వారా సమర్పించారు .మానుకోట జిల్లా ప్రజలు అందరు రాజకీయాలకు అతీతంగా ఒక్కటై మన ప్రాంతానికి వచ్చిన ప్రాజెక్ట్ ఇక్కడే నిర్మించే విధంగా నినదించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో టీపీజేఏసీపిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కన్వీనర్ మామిడాల సత్యనారాయణ,, జిల్లా కో కన్వీనర్స్ షేక్ జానీ, సోమ విష్ణువర్ధన్ లు పాల్గొన్నారు

# వడ్డేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా..



### ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి..

### పదేళ్ల పాలకుల ఇంటి చుట్టూ ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పనులు..

### 1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని..



**తొవ్వ స్వాగతం ప్రతినిధి వడ్డేపల్లి/హనుమకొండ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.**
ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం 60 వ డివిజన్ వడ్డేపల్లిలోనో ముదిరాజ్ కాలనీ,ముస్లిం కాలనీలో SBH బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు,సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు.ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ,స్థానిక ప్రజలను,సమస్యలను అడిగితెలుసుకున్నారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి లో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు.ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,దివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య,సుధాకర్,రవీందర్,మేరీ,విజయ్,నవీన్ మరియు అధికారులు,కాలని